01ATP14_01ATP14.qxd 14-08-2024 PM 10:35 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 15 ఆగష్టు 2024 పేజీలు : 04

### స్వాతంత్ర్య పోరాటంలో

# ఉరవకొండకు సుస్థిర స్థానం..!

- స్వాతంత్ర్య సమరయోధుల జరిపిన పోరాటాలు చిరస్మరణీయం
- గాంధీ బజారులో స్వాతంత్ర్య పోరాట యోధుల జ్ఞాపక చిహ్నం
- స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేళ 'వార్త' పాఠకుల కోసం ప్రత్యేక కథనం



గాంధీ బజారులోని ప్రస్తుత ప్రభుత్వ ఐటీఐ కళాశాల ముందుగల (పాత జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల) భవనం ముందు స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చిహ్నం



స్వాతంత్ర్యా నంతరం ఏర్పాటైన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం

**ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త**

బ్రిటీష్ పాలకుల నిరంకుశ పరిపాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించడానికిగాను ఎందరో మహనీయుల సారధ్యంలో దాదాపు రెండు శతాబ్దాలపాటు కొనసాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో అనాధిగా రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరుగావున్న ఉరవకొండకు కూడా ఒక సుస్థిర స్థానం ఉంది. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులను అందించింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు గడిచిపోయి ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వజ్రోత్సవ వేడుకలు జరుపుకున్న సందర్భంగా మహనీయులను స్మరించుకొంటూ 'వార్త' పాఠకుల కోసం ప్రత్యేక కథనం.

వివరాల్లోకి వెళితే... స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా టెలిఫోన్ తీగలు కత్తిరించి ఆంగ్లేయుల సమాచార వ్యవస్థను నాశనం చేసిన సమరయోధులు జాతీయ కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు అనేక ఉద్యమాలు చేపట్టి సమర్థవంతంగా నడిపిన మహామహులు ఎందరో వున్నారు. గాంధేయ సిద్దాంతాలతో మహాత్ముడు ఇచ్చిన పిలుపు మేరకు హరిజనోద్ధరణ మొదలు సహాయ నిరాకరణ, ఉప్పుసత్యాగ్రహం తదితర వాటి వరకు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ ప్రాంతానికి చెందిన సమరయోధులు కేవలం మితవాదులు మాత్రమే కాకుండా ఆనాటి అతివాద నాయకులకు కూడా ఇక్కడి నుండి సమర్థవంతంగా సహకారం అందించిన స్వతంత్ర్య యోధులు వున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 25 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా

మిగతా 2లో...

## ప్రజా సమస్యల పరిష్కారమే 'ప్రజా దర్బార్' ఉద్దేశం

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- అనంతపురం ఆర్అండ్బీ గెస్ట్‌హౌస్‌లో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించిన మంత్రి



మహిళల నుంచి సమస్యలు తెలుసుకొంటున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్న ఉద్దేశంలోనే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని ఆర్అండ్బీ గెస్ట్‌హౌస్‌లో బుధవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి భరోసా ఇచ్చారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలు వాటి పరిష్కార మార్గాలపై కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌తో మాట్లాడి తగిన సూచనలు చేశారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అందులో భాగంగానే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సమస్యలను తెలుసుకొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ప్రభాకర్‌రావు, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, ఏపీఎంఐపీ పీడీ రఘునాథరెడ్డి, ఏడీ ఫిరోజ్‌ఖాన్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





# పుట్టగొడుగుల్లా వెలసిన నర్సరీలు

- నాశిరకం నార్లతో రైతులకు టోకరా - నిబంధనలు పాటించని వైనం
- అధికారులు పట్టించుకోవడం లేదని రైతుల ఆరోపణ
- ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసుకున్న ప్రైవేటు వ్యక్తులు



నర్సరీలను తనిఖీ చేస్తున్న హార్టికల్చర్ అధికారి మౌనిక

**రాయదుర్గం, ఆగస్టు 14 ప్రభాతవార్త:**

రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా నార్లుపెంచే నర్సరీలు రాయదుర్గం పట్టణ చుట్టు ప్రక్కల దాదాపు 60వరకు నర్సరీలు ఎలాంటి నుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్నారు. ఈ నర్సరీల్లో ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం విత్తనాల కొనుగోలు, రైతుకు నారు అమ్మకాలప్పుడు రసీదులు ఇవ్వాల్సి ఉండగా అలా ఇవ్వడం లేదు. రైతుల అమాయకత్వాన్ని ఆశరాగా చేసుకొని నాశిరకం నారు అమ్మకం చేసి ధనార్జున చేస్తున్న నర్సరీ యజమానులు దీంతో లక్షల్లో నష్టపోతున్న రైతులు. జిల్లాలో మిరప, టమోట సాగు అధికంగా సాగవుతుంది. మిగిలిన వాటితో పోలిస్తే మిరప విత్తనం చాలా ఖరీదు. దీంతో నర్సరీల నిర్వాహకులు బళ్లారి, బ్యాడిగి మార్కెట్లో దొరికే లూజ్ విత్తనాలు ఇచ్చి మొక్కలు పెంచుతున్నారు. అవగాహన లేని రైతులు వాటిని కొలుగోలు చేసి లక్షల్లో నష్టపోతున్నారు. అధికారులను ఆశ్రయించినా ప్రయోజనం లేదు. అధికారులు మామ్ముళ్లకు అలవాటు పడి నర్సరీలను పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. రైతులకు టమోట అయితే సాహో అని చెప్పి ఇంకో రకం అంటకట్టి రైతులను నట్టే ముంచుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నర్సరీలను తనిఖీలు చేసి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై హార్చికల్చర్ అధికారిణి మౌనికను వివరణ కోరగా గత రెండు నెలల నుండి చాలా నర్సరీలను తనిఖీలు చేయడం జరిగింది, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆదేశించామన్నారు. నర్సరీ ఏర్పాటు చేసేటప్పుడు నర్సరీ చట్టం 2010ప్రకారం నర్సరీ లైసెన్సుల కోసం రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. నర్సరీ యజమానులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్యాకేట్ మీద ఉన్న విత్తనం రకం, ట్యాబ్ నెంబర్, కంపెనీ యొక్క విత్తన లేబుళ్లను చూసి నాణ్యమైన విత్తనాలను సేకరించాలన్నారు. విత్తనాల కొన్న వరిజినల్ రసీదును రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులకు చూపించాలి, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు రసీదులు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. నారు యొక్క ధరలను నర్సరీ యజమానుల బోర్డుపై ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలన్నారు. బిల్లు బుక్కులు కూడా రైతులకు ఖచ్చితంగా రసీదులు ఇవ్వాలన్నారు. కొత్తగా సేడ్ నెట్ నర్సరీలను ఏర్పాటు చేసుకొనే వారు రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇకపై లైసెన్సులు లేకుండా కూరగాయల నార్లను విక్రయించే నర్సరీలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు వందశాతం పాటించాలని ఆదేశించామన్నారు. ప్రస్తుతం ఈ పంట నమోదు కార్యక్రయం జరుగుతున్నాయి కాబట్టి నర్సరీలు తనిఖీలు చేయలేకపోయామని, ఇక ముందు తగిన చర్యలు చేపడుతామన్నారు. నాశిరకం నార్లు అమ్మినట్లైతే కేసులు నమోదు చేస్తామన్నారు.

## నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 14 ప్రభాతవార్త**



నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించనన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. నగరంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఉదయం 9.02 గంటలకు నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖామంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరగనుందన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఉదయం 8.40 గంటలకు అధికారులు, అనధికారులు హాజరవుతారన్నారు. అనంతరం 8.45 గంటలకు జిల్లా ఎస్పి రావడం, పెరేడ్ బృందంచే జనరల్ సెల్యూట్ సమర్పణ వుంటుందన్నారు. 8.50 గంటలకు కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ హాజరవుతారని, పెరేడ్ బృందంచే జనరల్ సెల్యూట్ సమర్పణ నిర్వహిస్తారన్నారు. ఉదయం 8.58 గంటలకు మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని తెలిపారు.

## ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు ఇకనైనా మారండి..సార్

- టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి



తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక వీడియో సందేశం ద్వారా సంచనల వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి.. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఇకనైనా మారండి సార్.. అంటూ..చాలా బాధాకరంగాఉంది. మేము కేసుల్లో ఉంటే ఉదయానే వెళ్లి సంతకాలు పెట్టండి అంటూ బెయిల్స్ ఇస్తారు. ప్రస్తుతం ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లకు ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరంగా ఉంది. గతంలో చాలా దారుణాలు జరిగాయి. ఎలాంటి సంబంధం లేని వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపారు. నా విషయంలో పోలీస్‌స్టేషన్‌లో కంప్లెంట్ ఇచ్చి 20 రోజులు అయింది. ఎంత వరకు తప్పు చేశానో నాకు తెలుసు. తప్పు చేసి ఉంటే బాధపడే వాన్ని కాదు. ఈ రోజు జరుగుతున్న పరిస్థితులపై సంతృప్తికరంగా లేను క్షమించండి. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఇక ముందు ఇలా చేయవద్దండి అంటూ జేసి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మాకు కోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చింది. మీకు మాత్రం కండిషన్ బెయిల్ డిజిపి ఇచ్చారు. కండిషన్‌బెయిల్ అంటే ఉదయం సాయంత్రం సంతకాలు పెట్టి నిబంధనల ప్రకారం ఉండాలి. ఆ పరిస్థితి ఐఏఎస్, ఐపిఎస్‌లకు వర్తించవ.ప్రస్తుతం జరుగుతున్న పరిణాల పట్ల నేను హ్యాపీగా లేనుసార్.. ఇకనైనా ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు మారాలని విజ్ఞప్తి చేస్తున్నానంటూ ఒక వీడియో ద్వారా జేసి ప్రభాకర్‌రెడ్డి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జేసి ప్రభాకర్‌రెడ్డికి గతంలో గుండెపోటు తీవ్రంగా రావడంతో బైపాస్ సర్జరీ కూడా చేశారు. ఆ సర్జరీ నుంచి కోలుకుని రాజకీయాల్లో విధి నిర్వహణలో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. ఇటీవల మళ్లీ హైదరాబాదులో గుండె పరీక్షలు చేయించిన నేపథ్యంలో మళ్లీ వైద్య నిపుణులు స్టంట్లువేసి చికిత్సలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల ఒక వీడియో సందేశం ద్వారా తాడిపత్రి ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలించే వారిపై విరుచుకు పడ్డారు. ప్రస్తుతం మళ్లీ మరో వీడియో ద్వారా ఐఎఎస్‌లు, ఐపిఎస్‌ల గురించి తనదైన శైలిలో ఆరోపణలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది.









# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకై సర్వం సిద్ధం

- ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్పి వి.రత్న



ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్పి వి.రత్న ఇతర ఉన్నతాధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 14, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకలకు జెండా ఆవిష్కరణకై రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ రానున్నట్లు అధికారులు తెలియజేశారు. బుధవారం ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా ఎస్పి వి.రత్నలు పరిశీలించి అధికారులను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాల షెడ్యూల్‌ను అధికారులు తెలుపుతూ పెరేడ్ గ్రౌండ్ నందు డయాస్, స్టేజ్ డెకరేషన్, ప్రోటోకాల్ మేరకు సిటింగ్ అరెంజ్‌మెంట్స్ పకడ్బందీగా చేయాలని పుట్టపర్తి ఆర్‌డిఓను, పెరేడ్ గ్రౌండ్ నందు పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా నిర్వహించాలని పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్‌ను, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అన్ని అంశాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు. గురువారం ఉదయం 08:40 గంటలకు అధికారులు, అనధికారులు హాజరవుతారని, అనంతరం 08:55 గంటలకు జిల్లా ఎస్పి రావడం, పరేడ్ బృందంచే జనరల్ సెల్యూట్ సమర్పణ ఉంటుందని, 08:57 గంటలకు కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్‌విచ్చేయడం జరుగుతుంది. అనంతరం ఉదయం 09:05 గంటలకు మంత్రి సవితమ్మ జాతీయ పతాకావిష్కరణ చేసిన పిదప పరేడ్ కమాండర్ చే రాష్ట్రీయ సెల్యూట్ సమర్పణ, గౌరవవందనం స్వీకరిస్తారని, 09:10కు మార్చ్‌ఫాస్ట్, 09:15కు మంత్రి ప్రసంగం, 09:50 గంటలకు వేదిక ముందు నుండి పరేడ్ బృందం నిష్క్రమణ, 10:00 గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, 10:15 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 10:40 గంటలకు విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాల ప్రదానం, 11:40 గంటలకు స్టాల్స్ సందర్శించుట, మధ్యాహ్నం 12:00 గంటలకు ముగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, అడిషనల్ ఎస్పి ఎన్.విష్ణు, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిఎస్పి విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.











02ATP27_02ATP27.qxd 14-08-2024 PM 10:35 Page 1



## మొట్టమొదటిసారిగా దుర్గం చరిత్రలో ఫ్లడ్ లైట్ నడుమ కెపిఎల్ టోర్నమెంట్

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ధర్మతేజ

మొట్టమొదటిసారిగా దుర్గం చరిత్రలో ఫ్లడ్ లైట్ నడుమ కెపిఎల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కెపిఎల్ టోర్నమెంట్ ఏర్పాట్లు పరిశీలించిన ధర్మతేజ తెలిపారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న కెపిఎల్ టోర్నమెంట్‌ను టిడిపి నాయకులు ధర్మతేజ పనులనుపరిశీలించారు. క్రీడాభిమానులు తిలకించడానికి, మ్యాచ్ లైవ్ స్టేజ్ బారికేడ్లు పరిశీలించారు.

## రైతుపై ఎలుగబంట్లు దాడి.. తీవ్రంగా గాయపడిన రైతు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త


ఎలుగుబంట్లు దాడిచేయగా తీవ్రంగా గాయపడిన రైతు

కళ్యాణదుర్గం మండలం ఉప్పు వంక వద్ద రైతుపై రెండు ఎలుగుబంట్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. బుధవారం తెల్లవారు జామున వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తున్న రైతు రామన్నను అటుగా వచ్చిన రెండు ఎలుగుబంట్లు హఠాత్తుగా దాడి చేయగా రైతు తలకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. వెంటనే మెరుగైన చికిత్స కోసం అనంతపురంకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రైతుల పొలాల్లో ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయని రైతులు కొద్దిరోజులుగా గగ్గోలు పెడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయా చుట్టుపక్కల గ్రామ ప్రజలు సైతం వాపోతున్నారు. వెంటనే అక్కడ సంచరిస్తున్న ఎలుగుబంట్లను కట్టడి చేయాలని ఫారెస్ట్ అధికారులను కోరుతున్నారు.

## ఎంఎల్‌ఏ చొరవతో విద్యా నగర్‌లో విద్యుత్ దీపాలు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త


విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

పట్టణంలో స్థానిక విద్యా నగర్‌లో వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ సుదీప్తి భర్త సుధీర్ తొలగించిన వీధి లైట్ల విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తక్షణం కాలనీలో తిరిగి లైట్స్ ఏర్పాటు చేయాలని మ ఉన్సిపల్ అధికారులను ఆదేశించారు. స్థానిక వార్డు నాయకులు పాండురంగ జివి ఆంజినేయులు, వెలుగు లోకేష్ ప్రసాద్, పి.రామాంజినేయులు ఆధ్వర్యంలో వీధిలైట్లను ఏర్పాటు చేసిన టిడిపి నాయకులు, ఎమ్మెల్యే స్పందించినందుకు విద్యా నగర్ ప్రజలు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## పకడ్బందీగా ఓటరు నమోదు కార్యక్రమం...

డి.హీరేహాళ్, ఆగస్టు 14 ప్రభాతవార్త:


మాట్లాడుతున్న తహాసీల్దార్ అనిల్‌కుమార్

మండలంలో చేపట్టనున్న ఓటర్ నమోదు కార్యక్రమం పకడ్బందిగా నిర్వహించనున్నట్లు తహాసీల్దార్ అనిల్‌కుమార్ తెలిపారు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహాసీల్దార్ వార్తకు చెప్పారు. మండల పరిధిలోని 16పంచాయితీల్లో ఓటరు నమోదు కార్యక్రమం బిఎల్‌ఓల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ఈ ఓటరు నమోదులో 2025సంవత్సరంకు 18ఏళ్ళు పూర్తి అయ్యే యువతి యువకులందరిని ఓటర్లుగా గుర్తించి నమోదు చేసి అనంతరం చెర్పులు, మార్పులు లాంటివి చేపట్టడం జరుగుతుందని ఆయన సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమం ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 30దాకా ఇంటింటికి తిరిగి చేయాల్సిన విధానాలను బిఎల్‌ఓలకు సూచనలు చేసినట్లు ఆయన చెప్పారు.

## బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా ర్యాలీ

రాయదుర్గం, ఆగస్టు 14 ప్రభాతవార్త:

పట్టణంలో స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బాలగంగాధర తిలక్ పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్రమోడి పిలుపుమేరకు పట్టణంలో జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ శాంతినగర్ నుండి బళ్లారి రోడ్డు మీదుగా వినాయకసర్కిల్ వరకు చేపట్టారు. ర్యాలీలో బాలగంగాధర్ తిలక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని జాతీయ జెండా పై నినాదాలు చేశారు. నేడు ఆగస్టు 15న ప్రతిఒక్కరు మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఐఖ్యంగా ఉండి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి పౌరునిపై ఉందని పట్టణాధ్యక్షుడు వడ్డే అంబోజిరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జింకా వసుంధర, శివశంకర్, ప్రకాష్ కాంబ్లే, శంకర్, గోపాల్, గురుస్వామి, హరిప్రసాద్, మిట్టే రామన్న, ఆంజినేయులు, ముదిగల్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 1000అడుగుల జాతీయ జెండా ర్యాలీ**

స్థానిక ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడు బంగి శివ ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మిబజార్ నుండి వినాయకసర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి 1000అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మూడు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపివిబిఎస్ లీగల్ అడ్వైజర్‌గా అడ్వకేట్ రాజేశ్వరి

చిలమత్తూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపివిబిఎస్) లీగల్ అడ్వైజర్‌గా, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా అడ్వకేట్ రాజేశ్వరిని ఎన్నుకున్నట్లు బుధవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఏపివిబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విక్రమ్‌నాయుడు, కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి జక్కల శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్ రాజేశ్వరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## గుత్తిలో మహిళ అదృశ్యం


అదృశ్యమైన మహిళ (ఫైల్‌ఫోటో)

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త

పట్టణంలో బుధవారం కర్నూల్‌కు చెందిన మహిళ అదృశ్యమైనట్లు కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. గొనగొండ్ల మండలం నెలటూరు గ్రామానికి చెందిన ఎస్తేరమ్మ అనే మహిళకి మతిస్థిమితం లేదు. ఆమెను ఈ నెల 9న లచ్చానుపల్లిరోడ్డులో వున్న స్వస్థతశాలకు వచ్చింది. తదుపరి కనిపించకుండా పోయింది. మహిళ అదృశ్యంపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లేపాక్షి కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన హిందూపురం ఏడిజె

లేపాక్షి, ఆగస్టు 14 ప్రభాతవార్త


వంటగదిని పరిశీలిస్తున్న ఏడిజె శైలజ

మండల కేంద్ర మైన లేపాక్షి కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని హిందూపురం అదనపు జిల్లా జడ్జి శైలజ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, స్టోర్‌రూము, టాయిలెట్లు, డార్మెటరీ, తరగతి గదులు, ఇతర మౌళిక వసతులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాలయంలో మరింత పరిశుభ్రత వుంచుకోవాలన్నారు. ఎలాంటి లోటుపాటు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులను మరింత జాగ్రత్తగా కనిపెట్టుకుని వుండాలన్నారు. అదేవిధంగా సూదర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తలు వహించాలని కస్తూరిబా విద్యాలయం స్పెషలాఫీసర్ నీలిమకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎస్ఐ గోపి, ఏపిపి శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

లేపాక్షి, ఆగస్టు 14 ప్రభాతవార్త

మండల కేంద్రం సమీపంలోని కంచిసముద్రం రహదారిలో లేపాక్షి ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురిని అరెస్ట్ చేయడంతో పాటు రెండు మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కంచిసముద్రం రహదారిలోని చలపతి షెడ్ పక్కన తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో రెండు మోటర్‌సైకిళ్లపై తరలిస్తున్న 1392 మద్యం బాటిళ్లు, 90 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. రెండు మోటర్‌సైకిళ్లతో పాటు నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నిందితులు కల్లూరు గ్రామానికి చెందిన వారన్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## తప్పిపోయిన బాలుడు అప్పగింత

గుత్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త


తప్పిపోయిన బాలున్ని అప్పగిస్తున్న దృశ్యం

గుత్తి పట్ణంలోని కోట ప్రాంతానికి చెందిన మనోజ్‌కుమార్ అనే 10వ తరగతి విద్యార్థి ఆచూకీని పోలీసులు బుధవారం కనుగొన్నారు. తల్లి మందలించడంతో ఇళ్లు వదిలి పట్టణంలో కలియతిరుగుతున్న అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తదుపరి తల్లిదండ్రులు చౌడమ్మ, కుళ్లాయిస్వామిలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆశాబేగం, ఎఎస్ఐ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో క్రికెట్ సందడి-ఫ్లడ్‌లైట్ల కాంతులతో డే అండ్ నైట్ మ్యాచులు

**-ఐపిఎల్ తరహాలో కళ్యాణదుర్గం ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) పోటీలు**

**-యుట్యూబ్ ద్వారా ప్రత్యక్ష వీక్షణ ఏర్పాట్లు**

కళ్యాణదుర్గం, అగస్టు 14 ప్రభాతవార్త


వీక్షణ గ్యాలరీ ఏర్పాటును పరిశీలిస్తున్న నిర్వాహకులు ధర్మతేజ, గోపీ తదితరులు

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఐపిఎల్ తరహాలో కెపిఎల్(కళ్యాణదుర్గం ప్రీమియర్ లీగ్) క్రికెట్ పోటీలకు ఏర్పాట్లు చేస్తూండటంతో క్రికెట్ సందడి నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని గ్రామీణ యువతను క్రీడారంగంలో ప్రోత్సహించి, ప్రతిభను వెలికితీయడంలో భాగంగా ఈ క్రికెట్ పోటీల నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల నిర్వహణ


ప్రత్యేకంగా పిచ్‌ను ఏర్పాటు చేసిన దృశ్యం

కోసం అరుమంది ప్రాంచైజర్లు క్రీడాకారుల జట్లను ఎంపిక చేసుకుని పోటీలకు సిద్దం చేసుకున్నట్లు తెలిపారు. ఈనెల 15వ తేది నుండి ఫైనల్ మ్యాచ్ 18వ తేదిన నిర్వహించేలా డే అండ్ నైట్ తరహాలో పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. 8 ఓవర్ల మ్యాచ్‌లతో పాటు ఫైనల్‌కు 10 ఓవర్లతో పోటీలను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ తరహాలో బెంగళూరు నుండి అంపైర్లను రప్పించి చాలా పకడ్బంధీగా క్రీడాస్ఫూర్తిని చాటి చెప్పేలా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను తిలకించేందుకు 5 వేలమంది వీక్షకులను గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారాల కోసం యూటూబ్ ఛానళ్లు ఏర్పాటు చేసినట్లు కూడా నిర్వాహులు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలను పట్టణంలోని క్రీడాకారులే కాకుండా నియోజకవర్గవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు తరలి రానున్నారు. ఈ కెపిఎల్ క్రికెట్ పోటీలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళ్యాణదుర్గం చరిత్రలోనే తొలిసారిగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు తిలకించేందుకు క్రీడాకారులు ఉత్సాహం చూపుతున్నారు.

## కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరిస్తున్న సిఐటియు


విరాళాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు.

కణేకల్లు, ఆగస్టు 14 ప్రభాతవార్త:

ప్రకృతి వైపరీతాల్లో భారీ వర్షాలకు అతలాకుతలమైన కేరళ రాష్ట్రానికి తమ వంతు సహాయం చేయాలని సదుద్దేశంతో కణేకల్లులో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన వీధుల గుండా విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నాగరాజు మట్లాడుతూ భారీ వర్షాలకు కేరళ రాష్ట్రం ప్రజలు తమ ఇండ్లు, ఆస్తులు కోల్పోయి నడిరోడ్లపై బిక్కుబిక్కు మంటూ ప్రజలు అలమటిస్తున్నారన్నారు. మన వంతు సాయం వారికి ఒతో సహాయం చేసి వారికి ఒక పూట అన్నం పెట్టే విధంగా వాళ్లకు చేయూత అందిద్దామన్నారు. అన్ని కోల్పోయిన సాయం కోసం ఎదురుచూస్తున్న వాళ్లకు సిఐటియు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగరాజు, రాము, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎలుగుబంట్ల సంచారం-పలువురిపై దాడి

**అంధోళనలో గ్రామీణ-పట్టణ ప్రజలు-అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు**

కళ్యాణదుర్గం, అగస్టు 14 ప్రభాతవార్త


జనావాసాల్లో సంచరిస్తున్న ఎలుగుబంట్లు


ఎలుగుబంట్ల దాడిలో తీవ్రంగా గాయపడిన రైతు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇటీవల కాలంలో ఎలుగుబంట్ల దాడులు విపరీతంగా పెరుగుతున్నాయి. కళ్యాణదుర్గం పట్టణం చుట్టూ కొండలు, గుట్టలు ఉండటంతో వాటిని కేంద్రంగా చేసుకుని చిరుతలు, ఎలుగుబంట్లు, నెమళ్లలాంటి వన్యప్రాణులు ఉంటున్నాయి. నిన్నమొన్నటి దాకా చిరుతపులులు జనావాసాల్లోకి వచ్చి గొర్రెలు, ఆవులును చంపి తినడంతో పాటు అపుడపుడు ప్రజలపై కూడా దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయి. ప్రధానంగా పశువుల మేత కోసం వెళ్లే సందర్భంలో పొలాల్లో గొర్రెల మందలపై దాడులు జరిగేవి. అయితే ఇటీవల కాలంలో ఎలుగుబంట్లు దాడి విపరీతమౌతోంది. కేవలం రెండు మాసాల వ్యవధిలోనే ఎలుగుబంట్లు గుంపులు, గుంపులుగా సంచరించడం కలకలం సృష్టిస్తోంది. ఇటీవల కాలంలో శ్రీ అక్కమ్మ కొండ ప్రాంతం నుండి సమీపంలోని పార్వతీనగర్, అనంతపురం రోడ్డు, ప్రభుత్వ అసుపత్రి, విద్యానగర్, దొడగట్ట రోడ్డు తదితర ప్రాంతాలలో రాత్రిళ్లు సంచరిస్తున్నట్లు సోషల్ మీడియాల్లో ప్రసారం కావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు, ఇటీవల దొడగట్ట రోడ్డులోని ఒక బిస్కెట్ గోడౌన్‌లోకి రెండు సార్లు వెళ్లి ఎలుగుబంటి హాలచల్ చేసినట్లు సిసి కెమెరాల్లో నిక్షిప్తమైంది. నిన్న రాత్రి ప్రభుత్వ అసుపత్రి నుండి సమీపంలోని విద్యానగర్ వీధుల్లో సంచిరించినట్లు వీడియోలు హల్‌చల్ చేసాయి, ప్రాతఃకాలం, సాయంత్రం వాకింగ్‌కు వెళ్లేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉప్పొంక వద్ద ఉదయాన్నే పొలం పనుల కోసం వెళుతున్న రైతు రామన్న వెళుతుండగా ఏకకాలంలో రెండు ఎలుగుబంట్లు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో ప్రాణాపాయస్థితిలో అనంతపురంలో చికిత్సలు పొందుతున్నాఏడు. కొండల్లో వన్యప్రాణులకు అహారం, నీరు దొరకక పోవడంతో జనావాసాల్లోకి దూసుకువస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టిడిపి, సిపిఎం నాయకులు అచ్యుత్ ప్రసాద్, సునీల్, వెలుగు లోకేష్ తదితరులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేసారు. చేసం

## రేషన్ బియ్యం సీజ్

డి.హీరేహాళ్, ఆగస్టు 14 ప్రభాతవార్త:


పట్టుకున్న రేషన్ బియ్యంను చూపుతున్న పోలీసులు

మండల పరిధిలోని సోమలాపురం గ్రామ శివారుల్లో అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న రేషన్ బియ్యంను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మడెనహాళ్లి గ్రామానికి చెందిన ఓబన్న మరియు బొమ్మదేవరపల్లి గ్రామానికి చెందిన సురేష్‌లు ఇరువురు డి.హీరేహాళ్ మండల పరిధిలోని సోమలాపురం, నాగలాపురం, చెర్లోపల్లి గ్రామాలల్లో కొనుగోలు చేసిన 20క్వింటాళ్ల బియ్యంను వాహనంలో అక్రమంగా కర్ణాటక రాష్ట్రం చెళ్లికేరకు తరలిస్తుండగా సోమలాపురం చెక్‌పోస్టు వద్ద పట్టుకొన్నట్లు ఆయన తెలిపారు. బియ్యంను స్వాదీనం చేసుకొని, వాహనాన్ని సీజ్‌చేసి వారిపై కేసు నమోదు చేశామన్నారు.

## ప్రతిఒక్కరు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి.... మలేరియా అధికారి

గుమ్మఘట్ట, ఆగస్టు 14 ప్రభాతవార్త:


అవగాహన కల్పిస్తున్న మలేరియా అధికారి

ప్రతి ఒక్క రూ ఆరోగ్యంపై కనీస అవగా హన కలిగి ఉండడంతో వల్ల జబ్బులు నుంచి రక్షణ కల్పించుకోవ చ్చని మలేరి యా సబ్ యూ నిట్ అధికారి నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం గుమ్మఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారెంపల్లి తాండాలో సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అన్నం తినే సమయంలో చేతులను శుభ్రంగా కడుపుకోవాలని, ఇంటిలో ఉన్న నీటి తొట్టేలు, డ్రమ్ములు తదితర వాటిని వారానికోసారి శుభ్రం చేసుకోవాలని సూచించారు. దోమల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్‌ఎస్‌కు ఫ్యాన్లు వితరణ


ఫ్యాన్లను అందజేస్తున్న దృశ్యం

కుందుర్పి, ఆగస్టు 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జడ్పిహెచ్‌ఎస్ స్కూల్‌కు కుందుర్పి కెనరా బ్యాంకు మేనేజర్ జ్యోతిరామ్ కెనరా బ్యాంకు సిబ్బంది కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25క్రాంప్టన్ ఫ్యాన్లు విద్యార్థుల కోసం విరాళంగా 25 ఫ్యాన్లు అందించారు. వీటి ఖరీదు 50వేలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కిష్టప్ప, చైర్మన్ లక్ష్మణమూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాటంలో ఉరవకొండకు సుస్థిర స్థానం..!

**మొదటిపేజి తరువాయి...** గత 1972 ఆగస్టు 15 నుండి 1973 ఆగస్టు 14వ తేది వరకు స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం నాటి పంచాయితీ సమితి ఆధ్వర్యంలో గాంధీ చౌక్ ప్రాంతంలో ఒక జ్ఞాపక చిహ్నాన్ని ఏర్పాటు చేశారు. కాగా స్వాతంత్ర్య సిద్దించిన అనంతరం మహాత్ముడు మనల్ని వీడిపోయిన తరువాత ఆయన స్మృత్యార్థం స్థానిక పాత బస్టాండ్‌లో గాంధీ విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ విగ్రహాన్ని అప్పటి ముఖ్యమంత్రి బెజవాడ గోపాల్‌రెడ్డి ఆవిష్కరించనట్లు తెలుస్తుండగా నాటి నుండి ఆప్రాంతం గాంధీ చౌక్‌గా పిలువబడుతోంది. కాగా ఆ విగ్రహాన్ని 1997లో స్థానిక వార్ కార్యకర్తలు ధ్వంసం చేయగా తిరిగి దాన్ని మరమ్మత్తులతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఇదే రీతిలో విగ్రహం వుండగా అహింసను ప్రబోధించిన మహాత్ముడి విగ్రహం ముందే వార్ కార్యకర్తలు ఏకే 47తో ఒక వ్యక్తిని హత్య గావించడం విశేషం. కాగా పట్టణంలో ఎంతో ప్రాధాన్యతగల ఒకప్పుడు వ్యాపారాలతో కిటకిటలడిన గాంధీ బజారు ప్రాంతం నేడు వెలవెలబోతోంది.

ఉరవకొండ ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుల : ఉరవకొండ ప్రాంతానికి చెందిన కొందరు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను గాంధీ బజారులోని పాత జెడ్పీ బాలికోన్నత పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన స్మారక చిహ్నంలో పొందుపర్చారు. అందులో ఎస్.రామప్ప, బి.ఓబుళేసప్ప, గోరంట్ల ఎర్రప్ప, ఎం.సి.నరసింహులు, బి.పి.ఓబుళేసప్ప, పి.సి.రామన్నగౌడ్, ఉప్పర ఉరుకుందప్ప, టి.రామప్ప, రంగప్ప గారి చౌడప్ప, కొంచ సుంకప్ప, గుడుపాటి గోవిందప్ప, ఆర్.వెంకటనాయుడు, బుక్కిట్ల బసప్ప, జి.సి.వెంకన్న, జి.సి.నరసింహప్ప, ఉప్పర గోవిందప్ప, ఎస్.రామిరెడ్డి, సందా నారాయణప్ప, మాగం సుబ్బరాయుడు పేర్లు ఉన్నాయి.

ఉరవకొండ తొలినాటి విశేషాలు : ఉరవకొండ పంచాయితీ బోర్డు 19వ శతాబ్ధంలో ప్రారంభమైంది. 1888లో తొలిసారిగా ఉరవకొండ పంచాయితీ సమితి ఏర్పాటు అయినట్లు తెలుస్తోంది. ఉరవకొండలో సబ్ తాలుకా కార్యాలయాన్ని 1910లో ప్రారంభించారు. ఎడ్వర్డ్ రాజు పట్టాభిషేకం సందర్భంగా 1909లో ఉరవకొండలో గ్రంధాలయంను ప్రారంభించారు. దీనిని అప్పట్లో కారొనేషన్ రీడింగ్ రూమ్‌గా వ్యవహరిస్తూ 1959 మార్చి 9వ తేదిన జిల్లా కేంద్ర గ్రంధపాలకులు కె.యస్.ప్రకాశం ఆధ్వర్యంలో భవన నిర్మాణం పూర్తీ చేసుకోగా గ్రంధాలయంగా మారింది. గాంధీజీ పిలుపు మేరకు 1933లో మొదటి సారిగా హరిజన బాలుర వసతిగృహాన్ని ఉరవకొండ గాంధీగా పేరుపొందిన గట్టు వెంకటరమణప్ప ప్రారంభించారు. ప్రపంచమంతా భగవాన్ శ్రీ సత్యసాయి బాబాగా కొలువబడిన బాబా తన అవతార ప్రకటన చేసింది. 1940 సంవత్సరం అక్టోబర్ 20వ తేదిన ఉరవకొండ పట్టణంలోని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తోట బంగ్లాలోని రాతి గుండుపై కావడం విశేషం. 1954లో ఉరవకొండ పట్టణం విద్యుత్ వెలుగులు చూసినట్లు తెలుస్తుండగా తొలి సినిమా దిజయేటర్‌గా వెంకటేశ్వర సినిమాహాలును 1947-48 మధ్య కాలంలో ప్రారంభించి మూకీ సినిమాలు ప్రదర్శించారు. ఉరవకొండ ప్రాంతంలో మొదటిసారిగా మెడికల్ షాప్‌ను 1955లో గట్టు కరిబసప్ప గాంధీచౌక్ ప్రాంతంలో ప్రారంభించారు. మండల పరిధిలోని పెన్నహోబిళం ప్రాంతంలో 1934లో సంవత్సరంలో మెటల్ బిడ్జీను నిర్మించి ప్రారంభించారు. ఉరవకొండలో సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభమైంది 1934లో కాగా ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు భవనం 1984లో నిర్మించగా అప్పటి హైకోర్టు ప్రధాన నాయమూర్తి చల్లా కొండయ్య ప్రారంభించారు. ఉరవకొండలో ప్రభుత్వ వైద్యశాల 1883లో ప్రారంభం అయినట్లు తెలుస్తోంది. ఉరవకొండలో తొలిసారి వాణిజ్య బ్యాంకుగా సిండికేట్ బ్యాంకును 1956 అక్టోబర్‌లో ప్రారంభించారు. తపాలా కార్యాలయాన్ని దాదాపు 120 సంవత్సరాల క్రితం ప్రారంభించినట్లు తెలుస్తుండగా టెలిగ్రాఫ్ సేవలు ప్రజలకు 50 సంవత్సరాల క్రితం అందుబాటులోకి వచ్చాయి. పట్టణానికి తుంగభద్ర కాలువ నుండి తాగునీటి సరఫరాను 1976 డిసెంబర్ 5వ తేదిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగల్‌రావు ప్రారంభించారు. పట్టణాన్ని సహకార రంగంలో అభివృద్ధికై 1934లో గ్రామ పెద్దలు టౌన్ బ్యాంకును స్థాపించారు. అగ్నిమాపక కేంద్రం 1986 మార్చిలో ప్రారంభించగా భవనాన్ని 1993లో నిర్మించి ఫిబ్రవరి 8న ప్రారంభించారు.

## పోలీస్ వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవరిస్తుంది

**- గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ రత్న..**


టౌన్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ రత్న



ధర్మవరం, ఆగస్టు 14 ప్రభాతవార్త

పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకెళతామని ఎవరైనా గొడవలు సృష్టించాలని చూస్తే అటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న హెచ్చరించారు. బుధవారం సాయంత్రం ధర్మవరం 2 టౌన్, రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్లను ఎస్పీ రత్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బంది ఇబ్బందులను, పరిస్థితులను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పబ్లిక్ మంచి పోలీసింగ్ అందించాలన్న ఉద్దేశ్యంతో ముందుకెళ్తున్నామని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టడమే కాక ఎన్నికల ముందు ఆ తర్వాత జరిగిన గొడవలపై దృష్టి పెట్టి వాటిని పసిగట్టి నిలవరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అమలు చేయాల్సిన కార్యచరణను దిశా నిర్దేశం చేశారు.

## టిడిపి కార్యకర్తలతో మాట్లాడుతున్న ధర్మతేజ

కుందుర్పి, ఆగస్టు 14 ప్రభాతవార్త

మండలం ఇన్‌చార్జ్ ధర్మతేజ సాయంత్రం 8 గంటల సమయంలో టిడిపి కార్యకర్తలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌సి పక్కన మహిళలకు పురుషలకు పబ్లిక్ టాయిలెట్లు కట్టే ప్లేసును పరిశీలించారు. మన ప్రభుత్వంలో ఎంత వీలైతే అంత తొందరగా పూర్తి చేయానలి కార్యకర్తలకు తెలిపారు. ఆర్‌డిటి ఫాదర్ ఫెర్రర్ గ్రహానికి టిడిపి తమ్ముళ్లతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేశారు.


ఫాదర్‌విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

04ATP13_04ATP13.qxd 14-08-2024 PM 10:36 Page 1



# శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్దరణ పనులు

- మూడు గేట్లు తయారు చేస్తున్నాం - నీటి కొరత రాకుండా చూస్తాం..
- నిర్మాణం చేపట్టిన మూడు క ంపెనీలు బాగా పని చేస్తున్నాయి..
- రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి


మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో**

శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్దరణ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం 19 గేటు కొట్టుకొని పోయిన తర్వాత మంగళవారం నుంచి పనులు వేగవంతం చేయడమైందన్నారు. ఈ గేటు ప్రత్యామ్నాయ పనులలో భాగంగా చిన్న చిన్న గేట్లను తయారు చేయడం జరుగుతోందని, ఇందుకు మూడు గేట్లను తయారు చేసేందుకు మూడు కంపెనీలను కోరడమైందని, పనులను శరవేగంగా మ ఊడు కంపెనీలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ రోజు సాయంత్రానికి లేదా రేపు ఉదయం కల్లా మొదటి గేటు డెలివరీ చేయబడుతుందని, అయితే అంత లోపల చేయాల్సినటువంటి పనులన్నీ చేపడుతున్నారన్నారు. డ్యాం వద్ద దిగి పని చేసుకోవడానికి వీలుగా అక్కడ పారే నీటిలో కింద ఎటువంటి ఆధారం లేకుండా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నందున, ఈ పనులు చేయటానికి జిందాల్ కంపెనీ వారిని ఆశ్రయించగా వారి వద్ద నుంచి రెండు క్రేన్లను పంపుటకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ క్రేన్ల ద్వారా కిందకు దిగి, వెల్డింగ్ పనులు పూర్తి చేసేవిధంగా చూస్తున్నామని, భారతదేశంలోని మన ఇంజినీర్లు సాహసోపేతమైన చర్యని చేపడుతున్నారని, ఇది తుంగభద్ర బోర్డు, అధికారులు నిర్ణయమన్నారు. ఒకవైపు 30 వేల క్యూసెక్కుల నీరు పారుతున్న తరుణంలో ఎటువంటి ఆధారంగా లేకుండా నీటిపై పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ఈ రోజు సాయంత్రం గేట్లు, క్రేన్లు అందుబబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. బుధవారం ఉదయం అధికారులు పూజలు చేసి పనులు ప్రారంభజంచి ఈ కార్యక్రమాలన్నింటికీ కూడా శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ పనులన్నీ తప్పకుండా ఫలితాన్ని ఇస్తుందని, తద్వారా మన ప్రాంతాన్ని నీటి కొరత రాకుండా చూసుకోవడానికి అవకాశం ఉంటుందని, ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్నటువంటి డెవలప్‌మెంట్ మీతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# రాష్ట్ర సెబ్ విభాగం డైరెక్టర్ ఎం.రవి ప్రకాష్ రాష్ట్రపతి మెడల్‌కు ఎంపిక

- సర్వీసు ఆరంభం నుంచి ఇప్పటి వరకు ఆయన చేసిన విశిష్ట సేవలు గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పతాకాన్ని ప్రకటించిన కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ


రాష్ట్ర సెబ్ విభాగం డైరెక్టర్ ఎం.రవిప్రకాష్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర సెబ్ విభాగం డైరెక్టర్ ఎం.రవిప్రకాష్ తన సర్వీసు ప్రారంభం నుంచి ఇప్పటి వరకు చేసిన విశిష్ట సేవలు గుర్తించి కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి మెడల్‌కు ఎంపిక చేసింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవంగా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ దేశంలో విశిష్ట సేవలు అందించిన పోలీస్, ఫైర్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్, కరెక్షనల్ సర్వీసెస్ సిబ్బందికి గ్యాలంటరీ, సర్వీస్ మెడల్స్ అందించనుంది. ఈ మేరకు అవార్డు జాబితాను విడుదల చేసింది. ఇందులో భాగంగా తన సర్వీసు మొత్తంగా విశిష్ట సేవలు గుర్తించి ఎం.రవిప్రకాష్‌ని ఈ ప్రతిష్టాత్మక పతకానికి కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎంపిక చేయడం విశేషం. ఉమ్మడి చిత్తూరు జిల్లాలకు చెందిన ఎ ం.రవి ప్రకాష్ 1998 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుశాఖలో డిఎస్పీగా అరంగేట్రం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర్ డిఎస్పీగా ఆ తర్వాత మహబూబ్ నగర్, నల్గొండ, తాడిపత్రిలలో పని చేశారు. ఒకవైపు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ మరోవైపు మావోయిస్టులు, ఫ్యాక్షనిస్టుల కార్యకలాపాల కట్టడికి కృషి చేశారు. అనంతరం 2006 సంవత్సరంలో అధఅకారిగా పదోన్నతి పొంది విజయవాడ డిసిపి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల ఎస్పీగా పని చేశారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో కూడా ఎస్పీగా విధులు నిర్వహించారు. ఈ ర్వాత డిఐజిగా పదోన్నతి పొంది అవినీతి నిరోధక శాఖ, అనంతపురం రేంజ్‌లలో పని చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల బ్రహ్మోత్సవాలు, ప్రముఖుల భద్రత, తదితర సేవలు అందించారు. అనంతరం ఐజిగా పదోన్నతి పొంది రాష్ట్ర సెల్ విభాగంలో డైరెక్టర్‌గా పని చేస్తూ మత్తు పదార్థాలు, అక్రమ మద్యం, ఇతర రాష్ట్రాల మద్యం, ఇసుక అక్రమ రవాణాల కట్టడికి తీవ్ర కృషి చేస్తున్నారు.

# ఉపాధి కల్పించే పరిశ్రమలు తీసుకురండి

- ఎమ్మెల్యే పరిటాల సునీతకు రాప్తాడు ప్రజల విజ్ఞప్తి - 3వ రోజు రాప్తాడులో కూడా అదేస్థాయిలో వినతులు - భూఅక్రమాలు, ఫించన్లపై పెద్దఎత్తున ఫిర్యాదులు - ప్రకాష్‌రెడ్డి పనితీరు ఇంత అధ్వాన్నంగా ఉందన్న పరిటాల సునీత


ఎమ్మెల్యే పరిటాల సునీతకు సమస్యలను విన్నవిస్తున్న దృశ్యం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 14 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా రాప్తాడు ప్రాంతంలో మహిళలకు, యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకుని రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బుధవారం రాప్తాడు ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఇందులో ఎక్కువగా భూవివాదాలపై ఫిర్యాదులు వున్నాయి. ఆన్‌లైన్‌లో పేర్లు మార్చాలని, రెడ్‌మార్క్ వేశారని, తమ పేరు మీద ఆన్‌లైన్ చేయకుండా వేధిస్తున్నారని, మా భూములు మరొకరి పేరు మీదుగా రికార్డులు మార్చారని ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అలాగే అర్హత వున్నా ఫించన్లు ఇవ్వడంలేదని సునీత దృష్టికి తీసుకొచ్చారు. రాప్తాడు నియోజకవర్గం కేంద్రంలో స్మశాణవాటిక భూమిని కొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేయించాలని సర్పంచు సాకే తిరుపాల్, కన్వీనర్ పంపు కొండప్ప కోరారు. మరోవైపు గతంలో మీరు జాకీ పరిశ్రమలను తీసుకొచ్చారని కానీ ఆ తరువాత అది మరో ప్రాంతానికి పోయిందన్నారు. వ్యవసాయం రోజు రోజుకు తగ్గిపోతున్న నేపథ్యంలో మహిళలకు, అలాగే యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకుని రావాలని సునీతకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గతంలో జాకీ పరిశ్రమ తెస్తే, కమీషన్ల కోసం అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు దానిని వెళ్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ వచ్చి వుంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 10 వేల మందికి ఉపాధి లభించేదన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఖచ్చితంగా ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. రాప్తాడు నియోజకవర్గం కేంద్రంలో స్మశాణవాటిక సమస్య కూడా తీర్చలేని అసమర్థపాలన ప్రకాష్‌రెడ్డి చేశారన్నారు. పేదల భూములు కాజేయడం, రికార్డులు మార్చడం వంటి వాటితో ఐదేళ్ల పాలన సాగిందన్నారు. అధికారులు అసలైన హక్కుదారులకు భూములు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల విషయంలో రాజకీయాలు వుండవని, పార్టీలకు అతీతంగా ఎవరు ఏ సమస్యతో వచ్చినా పరిష్కరించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# దశాబ్దాల సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి పరిష్కారం

- నారాయణపురంలో 4.96 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన
- ముఖ్య అతిథిగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎంపి, ముఖ్య నాయకులు


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపి తదితరులు

**అనంతపురం అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**

గత కొన్ని దశాబ్దాలుగా అనంతపురం అర్బన్ పరిధిలోని నారాయణపురం పంచాయితీలోని బ్రిడ్జి సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నారాయణపురం గ్రామంలో 4.96 కోట్ల నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి పనుల్ని శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు వెంకట శజవుదు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. భూమిపూజ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షం వస్తే ఐదు గ్రామాలకు వెళ్లేందుకు బ్రిడ్జి సమస్య ఉండేదని, ఇప్పుడు దానికి పరిష్కారంగా కాజ్ వేస్థానంలో బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 4.96 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. దీని వలన కోటంక, మర్తాడు గ్రామాలకు వెళ్లేందుకు 11 కిలోమీటర్లు కలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతులలక్ష్మి నరసింహులు, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపాటి రమేష్‌బాబు, తెలుగు మహిళ నాయకురాలు వద్దే భవాని, టిడిపి నాయకులు నెట్టం బాలకృష్ణ, ఒబుళపతి, వెంకటలక్ష్మి, రమాదేవి, చలం, రఘునాథ్, మాధవి నారాయణపురం పంచాయితీ టిడిపి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి పయ్యావుల కేశవ్‌ని కలిసిన అనంతపురం ఎమ్మెల్యే


మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# హోటల్ సప్తగిరి బల్లా 50వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యేలు,నాయకులు


పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**అనంతపురం అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**

అనంతపురం నగరం నడి బొడ్డున ఉన్న హోటల్ సప్తగిరి బల్లా 50వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్యే రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పివికెకె సంస్థల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. బల్లా సురేష్, బల్లా పల్లవి ఆహ్వానం మేరకు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేలకు బల్లా దంపతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం హోటల్‌లో ఉన్న వసతుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. 50 ఏళ్లపాటు జిల్లా కేంద్రంలో ఈ హోటల్ ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించిందన్నారు. ఇన్నేళ్లపాటు హోటల్ నిర్వహించడం అంత తేలిక కాదని, ఇది ఎంతో శ్రమతో కూడుకుందన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. సప్తగిరి పేరు మీదుగా సర్కిల్ ఏర్పడేంతకు ఇది ప్రాచుర్యం పొందిందన్నారు. బల్లా సురేష్ దంపతులు ఈ వ్యాపార రంగంలో మరిన్ని విజయాలు చూడాలని ఎమ్మెల్యేలు ఆకాంక్షించారు.

# స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గేయానంద్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో**

78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భభంగా సిఐటియు ఎఐకెఎస్, ఐద్వా, పిఎస్ఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యం.నాగమణి అధ్యక్షతన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ హాజరై ప్రసంగించారు. పోరాడి సాధించుకున్న స్వతంత్ర్యం లక్ష్యాలకు అనుగుణంగా ఉందో లేదో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగంపైన కార్మిక వర్గం పైన పెద్ద ఎత్తున దాడి జరుగుతోంది. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు కాల రాయబడుతున్నాయి. ప్రజా స్వామ్యం, లౌకిక వాదం,మహిళా హక్కులను కాపాడుకోవాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. దేశ సంపదకు సృష్టికర్తలైన శ్రమ జీవులపై దాడి చేస్తూ కార్పోరేట్ కుబేరులకు ప్రజల ఆస్తులను కట్టబెడుతున్నారు. ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి బిజెపి ప్రభుత్వం మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తోంది. ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు తగ్గించకపోగా మరింత పెంచుతున్నారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ విధానాన్ని తీసుకొచ్చి రైతాంగాన్ని దెబ్బతీస్తున్నారు. మహిళలపై నిత్యం దాడులు జరుగుతున్నాయి. వీటన్నింటిని అరికట్టడానికి 78 స్వాతంత్ర్య దినోత్సవం స్ఫూర్తితో కార్మికవర్గం అంతా ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకటనారాయణ, నాగభూషణం, రైతు సంఘంన ఆయుకలు చంద్రరెడ్డి, పిఎస్‌యుం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఐద్వా రాష్ట్ర కోశాధికారి, సావిత్రి, జిల్లా నాయకులు చంద్రిక, సిఐటియు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హర్‌ఘర్ తిరంగ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి, ఆగస్టు 14, ప్రభాతవార్త**

జాతి సమైక్యతను చాటేలా ప్రతి పౌరుడు మువ్వన్నెల జెండా ఎగురవేసి, ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిల్లలతో మువ్వన్నెల జెండాను చేతపట్టి ర్యాలీలు నిర్వహించి వాటి ఫోటోలను తీసి హర్‌ఘర్ తిరంగా వెబ్‌సైట్ నందు అప్‌లోడ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీలో జాతీయ సమైక్యతపై పోటీల కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మైనర్ పంచాయతీకి రూ.10 వేలు, మేజర్ పంచాయతీకి రూ.25 వేలు, చొప్పున నిధులుమంజూరు చేశారని, డ్వాక్రా మహిళలతో కూడా పెద్దఎత్తున జెండాలను చేతపట్టి గ్రామాల్లో ర్యాలీలను నిర్వహించాలని డిఆర్‌డిఎ పిడికి సూచించారు. మండల ప్రధాన కేంద్రాల్లో అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో సెల్ఫీపాయింట్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ సెల్ఫీదిగి ఫోటోను వెబ్‌సైట్ నందు అప్‌లోడ్ చేయాలని మండల అధికారులకు, కళాశాల యాజమాన్యాలకు తెలిపారు. అదే విధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలలో బస్సు స్టాండ్లలో, రైల్వే స్టేషన్‌లలో ప్రాముఖ్యత ఉన్న కూడళ్లలోసెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని, ఫోటోలు దిగి అప్‌లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను,మాజీసైనికులను, ఉదయం పోలీస్ బార్యాక్స్ నందు మంత్రి చేతుల మీదుగా ఘనంగా సాన్మినంచడం జరుగుతుందన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా సమిష్టి కృషి చేద్దాం

- వేడుకలోల సౌకర్యాల కల్పన, భద్రత, పరేడ్‌లలో ఎలాంటి లోపాలు లేకుండా శ్రమిద్దాం - జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ




స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ కెవి.మురళీ కృష్ణ



**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15న ఘనంగా జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత, బందోబస్తు, రియల్ టైం ఫుల్ డ్రెస్ పరేడ్ రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ బుధవారం పరిశీలించారు. ఈ రిహార్సల్స్ లో భాగంగా.. ముందుగా గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్‌ను పరిశీలించారు. అనంతరం పంద్రాగస్టు రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, తదితర వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత, సౌకర్యాలను సమీక్షించారు. పటిష్ట బందోబస్తు, ఏర్పాట్లతో ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చ ఏసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరినీ డిఎఫ్ఎండి ద్వారా తనికీ చేసి పంపాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రారంభం నుంచి ముగిసే వరకు జరుగు అన్ని అంశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచనలు, అనంతరం పోలీసు జాగిలాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, ఏఆర్ డిఎస్పీ మునిరాజ, ఆర్ఐలు రాముడు, మధు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపర్తి అర్బన్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సునీత

**పుట్టపర్తి టౌన్ ఆగస్టు 14 ప్రభాతవార్త**


పదవీ బాధ్యతలు చేపడుతున్న సిఐ సునీత

పుట్టణ అర్బన్ సిఐగా సునీత నియమితులయ్యారు.బుధవారం సిఐగా ఆమె పదవీ బాధ్యతలు చేపట్టారు.సిఐ కి సిబ్బంది స్వాగతం పలలి,శుభాకాంక్షలు తెలిపారు.గతంలో ఇక్కడ పనిచేసిన సిఐ కొండారెడ్డి అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లికి బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో సిఐ సునీత అనంతరపురం పిటిపి నుండి ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.ముఖ్యంగా సత్యసాయి సమాధి దర్శించుకొవడానికి దేశ విదేశీ భక్తులు వివిఐపిలు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.సిబ్బంది ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు సహకారంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా నిఘా పెడతామన్నారు.

# ఎమ్మెల్యే పల్లె సింధూర కార్యదర్శిగా ముద్దుపాటి లక్ష్మినారాయణ


ముద్దుపాటి లక్ష్మినారాయణ

**పుట్టపర్తి, ఆగస్టు 14, ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గం శాసన సభ్యులు రాలు పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా ముద్దుపాటి లక్ష్మినారాయణను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణ శాఖ కమీషనర్, డిజిపి ద్వారకా తిరుమల రావు బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ముద్దుపాటి లక్ష్మినారాయణ 1990లో సాధారణ ఉద్యోగిగా చేసి, ట్రాఫిక్ సూపర్‌వైజర్‌గా ఉమ్మడి అనంతపురం జిల్లాలో అక్రమ రవాణను అరికట్టి సంస్థ ఆదాయాన్ని పెచడంతో తనదైన ముద్ర వేసుకున్నారు. ఎస్‌బిటి ఫండ్ ప్రతినిధిగా, ఆర్‌టిసిలో గుర్తింపు పొందిన అతిపెద్దదైన ఎన్ఎంయు అసోసియేషన్‌లో ఉమ్మడి జిల్లా ముఖ్య సలహాదారుగా, ప్రచార కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా వివిధ హోదాలలో బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికికృషి చేశారు. అలాగే శాఖ పరంగా పలు మార్లు విదేశీ సేవలపై ప్రభుత్వంచే నియమితుడై ఆర్‌టిసి ఛైర్‌పర్సన్, వాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్, చీఫ్‌విప్, మంత్రులకు వ్యక్తిగత కార్యదర్శిగా సుదీర్ఘకాలం సవేలు అందించిన అపార అనుభవం ఉంది. గత ఉపాధ్యాయునిగా కూడా విద్యార్థులకు విద్యాభ్యాసం చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి విదేశీ పర్యటనలో భాగంగా అమెరికాలోని వివిధ రాష్ట్రాలలో పర్యటించి ఆంధ్రలో ఐటి కంపెనీలు స్థాపించుటకు కృషి చేశారు. ఈయన నియామకం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముద్దుపాటి మాట్లాడుతూ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సలహాలు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గంలోని అందరు ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకొని ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో, అంకిత భావంతో పనిచేస్తానని తెలియజేశారు.